క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

అట్లూరు: 2024–25 విద్యా సంవత్సరానికి 6, 11వ తరగతుల్లో స్థానిక కస్తుర్బాగాంధీ విద్యాలయం (కేజీబీవీ) ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పణిశ్రీ ప్రకటించారు. అలాగే 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్లు కూడా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనాథలు, బడిబయట పిల్లలు, బడిమానేసిన వారు, పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న బాలికలు ప్రవేశాలకు అర్హులన్నారు.

గానుగపెంటలో వలంటీర్లకు వందనం

పోరుమామిళ్ల: మండలంలోని గానుగపెంట సచివాలయంలో మంగళవారం పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి వలంటీర్లకు ప్రశంసాపత్రం ఇచ్చి సత్కరించారు. ముఖ్యమంత్రి వలంటీర్లకు ఇచ్చిన గురుతర బాధ్యత చిత్తశుద్ధితో ఆచరించిన వారు ప్రజల్లో నిలచిపోతారన్నారు. ప్రజలకు అవసర సమయాల్లో తోడుగా నిలచి, వారిని సహకరించిన వారు సన్మానానికి అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్‌విండో అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు. ఎంపీటీసీ కృష్ణారెడ్డి, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ఆదరించండి

దువ్వూరు: అన్ని వర్గాలకు మేలు చేసిన సీఎం జగన్‌ను మరోసారి ఆదరించాలని నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ వేమిరెడ్డి ఓబుళరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా కోరారు. మంగళవారం సాయంత్రం దువ్వూరులోని టీచర్స్ కాలనీ, రవ్వా వీధిలో బూత్ కమిటీ సభ్యులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని కొనియాడారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జెర్రి నడిపి ఓబయ్య, బూత్ కన్వీనర్ కుంపటి ఖాజాపీర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు వీపీ స్వామి, బందేఖాన్, అతావుల్లా, హుస్సేన్ పీరా, జలాలుద్దీన్, నారపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా

ప్రొద్దుటూరు : 13వ వార్డు కౌన్సిలర్ సికిలిగిరి ఇర్ఫాన్ బాషా మంగళవారం వార్డు పరిధిలోని మేదరవీధి, శ్రీరాములపేట, శ్రీనివాసనగర్, శంకర్‌రావు వీధి ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులు తమ సమస్యలను కౌన్సిలర్ దృష్టికి తీసుకురాగా.. మున్సిపల్ అధికారులతో చర్చించి పరిష్కారిస్తానని ఆయన తెలిపారు.

ఉద్యోగాలకు విద్యార్థులు ఎంపిక

ప్రొద్దుటూరు కల్చరల్ : ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కాలేజిలో మంగళవారం చెన్నైకి చెందిన వర్క్‌క హాల్ కంపెనీ హెచ్ఆర్ రిక్రూటర్ ఉద్యోగాలకు బీటెక్ ఫైనలియర్, ఎంబీఏ విద్యార్థులు ఎంపికయ్యారు. బీటెక్ విద్యార్థులు అయేషా, సుస్మిత, వినయ ప్రతీక, కౌసలయ్య, ఎంబీఏ విద్యార్థి కృష్ణ చైతన్య ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు.

‘వరద’ హుందాగా ప్రవర్తించాలి



టీడీపీ ప్రచారంలో పాల్గొన్న వ్యక్తి ఫొటోను చూపుతున్న బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు: ఎస్‌కేఎస్‌సీ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు తీసుకుంటూ మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో వరదరాజులరెడ్డి దగ్గర డ్రైవర్‌గా పనిచేస్తున్న సుబ్బరాయుడు అనే వ్యక్తి అందరికి పరిచయమేనన్నారు. ఆయన కళాశాలలో వేతనం తీసుకుంటూ మీకు డ్రైవర్‌గా పని చేయలేదా అని వరదను ప్రశ్నించారు. శంకరాపురం గ్రామానికి చెందిన రాము అటెండర్‌గా పనిచేస్తున్నాడని, వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేస్తున్న రసూల్ మీ వెంట ప్రచారంలో పాల్గొనలేదా అని నిలదీశారు. మున్సిపాలిటీలో కార్మికులు బదిలీపై పనిచేయడం సర్వసాధారణమేనని తెలిపారు. వాటర్ వర్క్స్ వద్ద పనిచేస్తున్న శివారెడ్డి డ్యూటీ లేని సమయంలోనే సోషల్ మీడియాలో పనిచేస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో పార్కు కూలీగా పనిచేస్తున్న ప్రభావతి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో మరుగుదొడ్లు శుభ్రంచేసే పని చేస్తోందని, అక్కడ పనిచేసే రవి మున్సిపాలిటీలో డివైడర్లు, పార్కుల క్లీనింగ్‌కు సంబంధించిన పని చేస్తున్నారని వివరించారు. ఎవరో చెప్పిన మాటలు విని వరదరాజులరెడ్డి స్పందించడం తగదని హితవుపలికారు. ఆయన హోదాకు తగినట్టుగా ఉంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మహ్మద్ రఫి పాల్గొన్నారు.

నేడు హుండీల లెక్కింపు

బ్రహ్మంగారిమఠం : వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో బుధవారం ఉదయం హుండీలను లెక్కిస్తామని మేనేజర్ ఈశ్వరాచారి తెలిపారు. పిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి కల్యాణ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీలను లెక్కిస్తామని పేర్కొన్నారు.

పేదల కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్‌సీపీ

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీసీ గోవిందరెడ్డి, డాక్టర్ సుధ, వైఎస్సార్‌సీపీ నాయకులు

బద్వేలు అర్బన్: పేదల కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు కొనియాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఎన్జీఓ కాలనీలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధన కోసం ఆవిర్భవించిన పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త అంకిత భావంతో సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చి పేదల గుండెల్లో నిలిచిపోయారని ప్రశంసించారు. కార్యక్రమంలో పీఆర్ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు పి.నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ గానుగపెంట రమణమ్మ, కుడా చైర్మన్ గురుమోహన్, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ బి.మునెయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, ఆర్.వి.సాయికృష్ణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, అందుకే ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నారని డీసీ గోవిందరెడ్డి, డాక్టర్ సుధ పేర్కొన్నారు. వైఎస్సార్ చేయూత నాల్గవ విడత నమూనా చెక్కు విడుదల సందర్భంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మహిళాభ్యుదయానికి నాంది పలికారని కొనియాడారు. మహిళల జీవితాల్లో వెలుగులు నింపడానికి వరుసగా నాల్గవ ఏడాది కూడా పథకాన్ని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. నియోజకవర్గంలోని బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాలతో పాటు బద్వేలు మున్సిపాలిటీలో ఈ పథకం ద్వారా 5,464 మంది లబ్ధిపొందనున్నారని తెలిపారు. అనంతరం మెగా చెక్కును విడుదల చేసి మహిళలకు అందజేశారు. అలాగే మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తా లక్ష్మిదేవి శ్రీరాములు, వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, ఆయా మండలాల కన్వీనర్లు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ, ఆయా మండలాల ఎంపీడీఓలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

కాశినాయన: ప్రతి కుటుంబాన్ని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించామని, రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఇటుగుల్లపాడు గ్రామంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మండలంలోని 9 చెరువులకు నీరు అందించేందుకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆదిత్యారెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, స్థానిక సర్పంచ్ నాగమణి, సౌమ్యదీప్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు శేషయ్య, సురేష్, ప్రభాకర్‌రెడ్డి, గురివిరెడ్డి, బాలయ్య, చిన్నకొండయ్య, కృష్ణారెడ్డి, నాగసుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేడు గోపవరంలో ప్రచారం

గోపవరం: గోపవరంలో బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, యువ నాయకులు ఆదిత్యరెడ్డి ప్రచారంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారం

మండలంలోని చిన్నగోపవరంలో తాగునీటి సమస్యను డీసీ గోవిందరెడ్డి, డాక్టర్ సుధ పరిష్కరించారు. బుధవారం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గోపవరం మల్లికార్జునరెడ్డి తెలిపారు.

పేదల సంక్షేమమే జగనన్న అజెండా

టీడీపీకి ఓట్లడిగే హక్కు లేదు: ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ సంబరాల్లో రాచమల్లు శివప్రసాదరెడ్డి తదితరులు

ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి జగనన్న జెండా, అజెండా బడుగు, బలహీన వర్గాల సంక్షేమమేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక మైదుకూరు రోడ్డులోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. అంతకుముందు 33వ వార్డులోని పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, 26వ వార్డు కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ నాగేంద్రారెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ ఝాన్సీరాణి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు సునంద, ఏపీ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాశయ్య, అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు మనోహర్, కౌన్సిలర్లు జిలాన్, కమాల్, సగర కార్పొరేషన్ డైరెక్టర్ మురళి, నూరి, బండారు సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు కళావతి, బాలకృష్ణ పాల్గొన్నారు.

కల్లూరు గ్రామంలో..

మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ నరేంద్రరెడ్డి, సుబ్రహ్మణ్యం, ఆదిశేషారెడ్డి, కిరణ్‌పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ముస్లింలందరికి ఎమ్మెల్యే రాచమల్లు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు ఇన్‌చార్జి అగ్గారపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 33వ వార్డులో 50 శాతం పైగా ముస్లిం మైనారిటీలు నివసిస్తున్నారని, రంజాన్ ప్రారంభం రోజున ఈ వార్డులో వారిని కలుసుకోవడం తనకు ఆనందంగా ఉందన్నారు.

టీడీపీ నేతలను ప్రశ్నించిన రాచమల్లు

2014 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో నియోజకవర్గానికి జరిగిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని శివప్రసాదరెడ్డి ప్రశ్నించారు. ప్రజలు డెకాయిట్లని, ఎన్నికల్లో మహాత్మాగాంధీ పోటీ చేసినా డబ్బు ఇవ్వకపోతే ఓడిస్తారని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చెప్పారని గుర్తుచేశారు. అలాంటి పార్టీకి, నాయకులకు ఓటు అడిగే హక్కు లేదని తేల్చిచెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్‌మిల్ ఖాజా, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు హేమకుమార్‌రెడ్డి, గుమ్మళ్ల పద్మ, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ శారద, ఎంపీపీ శేఖర్ యాదవ్, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షురాలు మద్దూరి దేవి, కొండా ధనలక్ష్మి, లక్కిరెడ్డి పవన్‌రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, రిషి, స్నూకర్ భాస్కర్, రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమి పూజ

మండలంలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీ వివేకానంద కాలనీలో నిర్మించనున్న డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రాచమల్లు మంగళవారం భూమి పూజ చేశారు. సచివాల కన్వీనర్ సుధాకర్, జంగమయ్య, కుమార్, శేఖర్, వార్డు మెంబర్లు సుమలత, స్వాతి, శ్రీనివాసులరెడ్డి, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఎంపీపీ శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ మళ్లీ సీఎం అయితే మరింత లబ్ధి

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

మైదుకూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితే రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మరింత లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మున్సిపాలిటీలోని 24వ వార్డు పరిధిలోని బండివారిపల్లెలో 20వ వార్డు పరిధిలోని గొల్లపల్లె, గొల్లపల్లె ఎస్సీ కాలనీలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 24వ వార్డు పరిధిలోని బండివారిపల్లెలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డితో కలిసి ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎంను ఆదరించాలని కోరారు.

ఆదర్శ సీఎం వైఎస్ జగన్

దేశంలోనే ఆదర్శ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ప్రశంసించారు. సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు దేశంలోని అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. బీఎల్ రఘురామయ్య, ఏసీకే రమణ, ఏసీకే చెంద్రాయుడు, భూమిరెడ్డి నరసింహులు, అందే నాగార్జున, బీపీ మోహన్, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి, ట్రాక్టర్ గౌస్, ఖాదర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి పాల్గొన్నారు.

గొల్లపల్లెలో..

మున్సిపాలిటీలోని 20వ వార్డు పరిధిలోని గొల్లపల్లె, గొల్లపల్లె ఎస్సీ కాలనీలో మంగళవారం సాయంత్రం రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వారు ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరిస్తే మేలు జరుగుతందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చొక్కం రమేష్, బీఎన్ కిట్టు, భూమిరెడ్డి వెంకటసుబ్బయ్య, మనోహర్, పప్పులయ్య, వెంకటశివ, పెద్ద మునయ్య, అరుణ్, సుబ్బరాయుడు, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, మార్కెట్‌కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, అధికార భాషా సంఘం సభ్యుడు తవ్వా వెంకటయ్య, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి జేష్టాది రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, భరత్ కుమార్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ట్రాక్టర్ గౌస్, దండు సుబ్బయ్య, ఖాదర్, భూమిరెడ్డి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నియోజకవర్గంలోని పలువురికి సీఎం సహాయ నిధి నుంచి అందిన రూ.3.31 లక్షల ఆర్థిక సాయం చెక్కులను మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి బాధితులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని రావులపల్లెకు చెందిన పాలకొండ శ్రీదేవికి రూ.55 వేలు, మూడిండ్లపల్లెకు చెందిన మంచాల లక్ష్మీనారాయణమ్మకు రూ.30 వేలు, తవ్వారిపల్లెకు చెందిన వై.వీరారెడ్డికి రూ.56 వేలు, మల్లాయపల్లెకు చెందిన కె.బాల నాగమ్మకు రూ.70 వేలు, చింతకుంటకు చెందిన షబానాకు రూ.60 వేలు, బోయపల్లెకు చెందిన కె.దేవమ్మకు రూ.60 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందింది.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

మున్సిపాలిటీ పరిధిలోని కేశలింగాయపల్లెలో మంగళవారం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామిడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

నేడు బి. మఠంకు ఎమ్మెల్యే రాక

బ్రహ్మంగారిమఠం : ఎమ్మెల్యే రఘురామిరెడ్డి బుధవారం ఉదయం 9 గంటలకు పలుగురాళ్లపల్లెకు వస్తున్నట్లు ఎంపీపీ వీరనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని ఎస్సీకాలనీలోని చర్చి దగ్గర రూ.10 లక్షలతో నిర్మిస్తున్న ప్రహరీ పనులకు భూమి పూజ, 10 గంటలకు గొడ్లవీడులో ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు. అలాగే 11 గంటలకు సోమిరెడ్డిపల్లె 1 గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

సంక్షేమ సారథి జగనన్న

చాపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ సారథి అని ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య కొనియాడారు. మండలంలోని అన్నవరం, మడూరు గ్రామాల్లో మంగళవారం మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్ చేసిన మంచిని ప్రజలందరికీ వివరించాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు పీరయ్య, మునేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, నీలనందారెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలను వినియోగించుకోండి

దువ్వూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సురేష్‌బాబు, రోషిణి కోరారు. మంగళవారం యర్రబల్లె గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో 382 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, కంటికి సంబంధించి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ చౌడూరు మదార్ బీ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

మైదుకూరు : విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో సిబ్బంది పనిచేయాలని ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ రమణ సూచించారు. మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల్లోని విద్యుత్ అధికారులు, సిబ్బందితో మంగళవారం మైదుకూరులోని డివిజన్ కార్యాలయంలో ఆయన విద్యుత్ శాఖ ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రైతుల సమస్యలపై స్పందించి సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల ఫీజులు వేయడం, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తక్షణమే స్పందించాలి

బద్వేలు అర్బన్ : విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించాలని సిబ్బందికి ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఎస్.రమణ సూచించారు. మంగళవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో బద్వేలు, గోపవరం, బ్రహ్మంగారిమఠం, అట్లూరు మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులతో సమావేశం నిర్వహించారు.

గీతాంజలి మృతికి కారణమైన వారిని శిక్షించాలి

ప్రొద్దుటూరు: గీతాంజలి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పొందిన లబ్ధిని గీతాంజలి సోషల్ మీడియా ద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిందన్నారు. ఇది ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు సోషల్ మీడియా ద్వారా ఆమెను మానసికంగా వేధించారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి మాట్లాడుతూ గీతాంజలి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు అరుణ, గరిశపాటి లక్ష్మీదేవి, జిల్లా ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు కొండా ధనలక్ష్మి, గుమ్మళ్ల పద్మావతి, పార్వతి పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ల: పట్టణంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి నివాలి అర్పించారు. అనంతరం సింగల్‌విండో అధ్యక్షులు చవ్వా వెంగల్‌రెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డితో కలసి విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు.

చాపాడు: చాపాడులో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో చాపాడు నాలుగు రోడ్ల కూడలి వద్ద గల దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

కలసపాడులో..

కలసపాడు: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సూదా రామకృష్ణారెడ్డి, సుదర్శన్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, పులివీరారెడ్డి, కొండాదామోదర్‌రెడ్డి, రాంబాబు, సింగరయ్య, షరీఫ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజారోహణ ప్రతిష్ట

బి.కోడూరు: మండలంలోని మున్నెల్లి అంకాలమ్మ ఆలయంలో ఆలయ ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన ధ్వజారోహణ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం వేదపండితులు బుజ్జిస్వామి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యాదివాసము, శయ్యాదివాసము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.